# ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి

- జిల్లాలో 1,90,718 మంది అర్హుల గుర్తింపు
- విద్య, సంక్షేమ శాఖల సమన్వయంతో కార్యక్రమ నిర్వహణ
- కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి
- ఊరూరా మాత్రల పంపిణీ

ఖిలావరంగల్, జూన్ 20: పిల్లల కడుపులో నులిపురుగులు చేరితే రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటి అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, వాటి నుంచి బయటపడేందుకు వైద్యుల సూచన మేరకు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారదదేవి కోరారు. నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం ఖిలావరంగల్ మధ్యకోటలోని ఆరెళ్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కలెక్టర్ అల్బెండజోల్ మాత్రలు వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 1 నుంచి 19 ఏళ్లలోపు పిల్లలు మాత్రలు వేసుకోవాలని సూచించారు. వీటితో ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. సెలవులో ఉన్న విద్యార్థుల ఇళ్లకు వెళ్లి మాత్రలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 1,90, 718 మంది అర్హులు ఉన్నారన్నారు. ఆశా, ఆరోగ్య, అంగన్‌వాడీ కార్యకర్తలతోపాటు వైద్య ఆరోగ్య శాఖలోని సూపర్‌వైజర్ కేడర్ సిబ్బంది ద్వారా అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తామన్నారు. ఈ మాత్రలు తీసుకున్న పిల్లలకు ఏమైనా సమస్య ఏర్పడితే ప్రతి ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు, ఆర్‌బీఎస్‌కే మొబైల్ హెల్త్ బృందాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వోలు, ప్రోగ్రాం అధికారులు, డివిజన్ల వారీగా పర్యవేక్షిస్తారన్నారు. విద్య, సంక్షేమ శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమానన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మొదటి రోజు మాత్రలు వేసుకొని పిల్లలు ఈ నెల 27న వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీఎంహెచ్‌వో వెంకటరమణ, 38వ డివిజన్ కార్పొరేటర్ భైరబోయిన ఉమ, డీఈవో వాసంతి, అభ్యుదయ సేవా మతి అధ్యక్షుడు పరశురాములు, జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ హైమావతి, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రకాశ్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ నరేశ్, డిప్యూటీ డెమో అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

రాయపర్తి: విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేస్తున్న వైద్యులు, అధికారులు

### నులిపురుగుల నివారణకు కృషి చేద్దాం

నర్సంపేట/నర్సంపేటరూరల్/వర్ధన్నపేట/ఖానాపురం: నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లావ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా నర్సంపేట పట్టణం, దుగ్గొండి మండలంలోని పాఠశాలలు, గురుకులాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు మాత్రలు అందించారు. కార్యక్రమంలో డాక్టర్ వనమాల, ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్, అంగన్‌వాడీ టీచర్ భారతి పాల్గొన్నారు. అలాగే, నర్సంపేట మండలంలోని 27 గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ సెంటర్లలోని విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఈవో సంజీవరావు, సంజయ్‌కుమార్, మల్లారెడ్డి, కోమల, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. వర్ధన్నపేట మండలంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు విద్యార్థులకు అల్బెండజోల్ గోళీలు అందజేశారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఖానాపురంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు ఆల్బెండజోల్ మాత్రలు అందించారు. 1 నుంచి 19 ఏళ్ల లోపు వారు నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకోవాలని కోరారు. తద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారన్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి జ్యోతి, హెచ్ఎం దూశం రాజేందర్, పీహెచ్‌సీ సిబ్బంది సునీత పాల్గొన్నారు.

ఖిలావరంగల్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థికి మాత్ర వేస్తున్న కలెక్టర్ సత్య శారదాదేవి

### నులిపురుగులతో పిల్లల్లో రక్తహీనత

రాయపర్తి/పర్వతగిరి/కాశీబుగ్గ/గీసుగొండ/చెన్నారావుపేట: నులిపురుగులతో పిల్లల్లో రక్తహీనత పెరుగుతుందని అదనపు డీఎంహెచ్‌వో డాక్టర్ సుధాకర్‌సింగ్ అన్నారు. రాయపర్తి జడ్పీహెచ్ఎస్‌లో ఆయన విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు. నులిపురుగుల వల్ల పిల్లల్లో ఆకలి మందగించడం, బరువు తగ్గడం, రక్తహీనత, చదువుపై శ్రద్ధ లేకపోవడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సురేశ్, హెడ్‌మాస్టర్ కృష్ణమూర్తి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సత్యవతి, ఏఎన్ఎం జయలత, ఆశ వర్కర్లు పాల్గొన్నారు. పర్వతగిరిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంపీడీవో శంకర్ అల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైద్యాధికారి ప్రశాంతితో కలిసి పిల్లలకు మాత్రలు వేశారు. కార్యక్రమంలో హెచ్ఎం పాక రమేశ్‌బాబు, ఎంపీటీసీ మాడుగుల రాజు, కార్యదర్శి రఘు పాల్గొన్నారు. వరంగల్ ఎల్‌బీనగర్‌లోని ప్రభుత్వ చార్‌బౌళి పాఠశాలలో పిల్లలకు మాత్రలు అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎర్రబెల్లి నర్సింగరావు, వైద్య సిబ్బంది అరుణ, లావణ్య పాల్గొన్నారు. గీసుగొండ మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. మండలంలో 10,512 మంది పిల్లలకు మాత్రలు వేసినట్లు ఎంఈవో సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్‌వో మధుసూదన్‌రెడ్డి, సూపర్‌వైజర్ కిరణ్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు. చెన్నారావుపేట మండల వైద్యాధికారి డాక్టర్ సరోజ మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నట్టల నివారణ మాత్రలు అందించారు. ఎంపీడీవో గోవిందరాజు, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సెంటర్‌లో కుళ్లిన కోడిగుడ్లు

కుళ్లిన కోడిగుడ్లను చూపుతున్న ఆయా

వర్ధన్నపేట, జూన్ 20: అంగన్‌వాడీ కేంద్రాలకు నాసిరకమైన కోడిగుడ్లు సరఫరా అవుతున్నాయి. ప్రభుత్వం కోట్లాది రూపాయల వ్యయంతో అంగన్‌వాడీ కేంద్రాలకు కోడిగుడ్లు, పౌష్టికాహారాన్ని సరఫరా చేస్తున్నది. అయితే, కాంట్రాక్టర్లు కాసులకు కక్కుర్తి పడి అంగన్‌వాడీ సెంటర్లకు నాసిరకమైన కోడిగడ్లను సరఫరా చేస్తున్నారనే అరోపణలు వినిపిస్తున్నాయి. పౌల్ట్రీఫాంల నుంచి చిన్న సైజు, నాసిరకం గుడ్లను తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారనే విమర్శలు బాహాటంగానే వినిపిస్తున్నాయి. తాజాగా గురువారం కుమ్మరిగూడెంతండాలోని అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చిన గుడ్లను నిర్వాహకులు పరిశీలించగా కుళ్లిపోయి ఉండడం, మరికొన్ని గుడ్లలో పిల్లలు తయారయ్యే దశ కనిపించడంతో ఆందోళనకు గురయ్యారు. ఈ విషయం సామాజిక మాధ్యమాల్లో ప్రచారం కావడంతో ప్రజల్లో తీవ్రంగా చర్చ జరుగుతున్నది.

## పాఠ్యపుస్తకాల విక్రయంపై రభస

విచారణ జరుపుతున్న ఎంఈవో రత్నమాలు

నెక్కొండ, జూన్ 20: మండలకేంద్రంలోని విద్యోదయ ఉన్నత పాఠశాలలో పాఠ్యపుస్తకాలను అధిక ధరకు విక్రయిస్తున్నారని, అధిక ఫీజు వసూలు చేస్తున్నారని, స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి బానోత్ వినోద్‌కుమార్, జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ ఆధ్వర్యంలో నాయకులు గురువారం పాఠశాల ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా నాయకులు, యాజమాన్యానికి మధ్య గొడవ జరిగింది. విషయం తెలుసుకున్న ఎంఈవో రత్నమాల, ఎస్సై మహేందర్ పాఠశాలకు చేరుకొని విచారణ జరిపారు. పోలీసుల రంగప్రవేశంతో వివాదం సద్దుమణిగింది.

## పారిశ్రామిక అభివృద్ధిపై దృష్టి సారించాలి

### దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టొద్దు

### కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి

ఖిలావరంగల్, జూన్ 20: జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధిపై దృష్టి సారించాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి అన్నారు. కలెక్టరేట్‌లో గురువారం జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు ముందుకొచ్చే వారికి అవసరమైన ప్రోత్సాహం అందించాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టొద్దన్నారు. టీఎస్ ఐపాస్ ద్వారా నూతనంగా 20 పరిశ్రమలు స్థాపించడానికి 42 రకాల అనుమతులను కమిటీ మంజూరు చేసిందన్నారు. రూ. 59.47 కోట్ల పెట్టుబడి ద్వారా 221 మందికి ఉపాధి కలుగుతుందన్నారు. అదే విధంగా టీ ప్రైడ్ ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు 21 వివిధ రకాల యూనిట్ల స్థాపనకు రూ. 81 లక్షల రాయితీలు మంజూరు చేసినట్లు చెప్పారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి నరసింహమూర్తి, ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ జోనల్ మేనేజర్ సంతోష్, జిల్లా గిరిజన శాఖ అభివృద్ధి అధికారి సౌజన్య, విద్యుత్ శాఖ డీఈ ఆనంద్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్, ఫ్యాక్టరీలు, కాలుష్యం నియంత్రణ మండలి, కుడా, డీటీసీపీ, వాణిజ్య పన్నుల శాఖ, రవాణా శాఖ, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు. అలాగే, కలెక్టర్ వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులతో ప్రభుత్వ పథకాల అమలు, కార్యాచరణ, పురోగతిపై సమీక్షించారు. రైతుబంధు, పంటల బీమా, పంటల నమోదు, విత్తనం, ఎరువులు, పురుగు మందుల అందుబాటు, వాటి తనిఖీలు, నమూనా సేకరణ, పంట దిగుబడి, లక్ష్యం, సాధింపు, వర్షాకాలం నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటలపై సూచనలు చేశారు. అలాగే, ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఆయిల్‌పాం పంటలు తదితర వివరాలపై చర్చించారు.

## తమిళ నాడు అధికారుల బృందం పర్యటన

కాశీబుగ్గ, జూన్ 20: వరంగల్ 13వ డివిజన్ ఎంహెచ్‌నగర్‌లోని మురికివాడలను తమిళనాడుకు చెందిన అధికారుల బృందం గురువారం సందర్శించింది. కార్పొరేటర్ సురేశ్‌జోషి, గ్రేటర్ అధికారులు స్లమ్ ఏరియాలో చేసిన అభివృద్ధి పనులను వారికి వివరించారు. మోడ్రన్ టాయిలెట్స్, అంతర్గత రోడ్లు, డ్రైనేజీలను పరిశీలించారు.

ఎంహెచ్‌నగర్‌లో పర్యటిస్తున్న సభ్యులు

# 'నీట్'ను రద్దు చేయాలి

కాశీబుగ్గ: ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

నర్సంపేట/ఖిలావరంగల్/కాశీబుగ్గ, జూన్ 20: నీట్‌ను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పంజాల రమేశ్ డిమాండ్ చేశారు. నర్సంపేట అంబేద్కర్ సెంటర్‌లో గురువారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. విద్యార్థుల భవిష్యత్‌పై బీజేపీ తన నిజస్వరూపాన్ని బయటపెట్టిందని ఎద్దేవా చేశారు. దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఒక్కో విద్యార్థి వద్ద రూ. 30 లక్షలు వసూలు చేసి బీహార్ రాష్ట్రంలో ప్లాన్ ప్రకారం 4వ తేదీన పేపర్ లీక్ చేయడం వల్ల 67 మంది విద్యార్థులకు టాప్ స్కోర్ వచ్చిందని ఆరోపించారు. కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం సరికాదన్నారు. కార్యక్రమంలో యాక య్య, సతీశ్, నాగరాజు, అశోక్, సందీప్, సాంబరాజు, యాదగిరి, అజయ్, ఈశ్వర్, రాజు, సారయ్య పాల్గొన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో వరంగల్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నిరసన తెలిపారు. ప్లకార్డులు చేతబూని కేంద్రానికి వ్యతిరేకంగా నినదించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రవి, జిల్లా కార్యవర్గ సభ్యుడు గన్నా రపు రమేశ్, ల్యాదల్ల శరత్, సంగీ ఎలేందర్, యాకోబు, రాజేందర్, వెంకటాద్రి, పాషా, సారయ్య పాల్గొన్నారు. నీట్ పరీక్ష లీక్‌కు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ మండల కార్యదర్శి రవీందర్ ఆధ్వర్యంలో పోచమ్మమైదాన్ సెంటర్‌లో ధర్నా చేసి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు సంద్ర కుమార్, ఎండీ కాశీం, పరికరాల రమేశ్, ఐలయ్య, కొయ్యడ మనోహర్, బుల్లె సామిల్, ఎండీ సాదిక్, శ్రీలక్ష్మి, అనూష, వసంత, భాగ్యశ్రీ, సరస్వతి పాల్గొన్నారు.

### సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు

నర్సంపేట: దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నేతలు

జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న టీఎన్జీవో ప్రతినిధులు

## ఘనంగా టీఎన్జీవోస్ అధ్యక్షుడి బర్త్‌డే వేడుకలు

ఖిలావరంగల్, జూన్ 20: టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు, ఉద్యోగుల జేసీ చైర్మన్ గజ్జెల రాంకిషన్ జన్మదిన వేడుకలను శివనగర్‌లోని నవజీవన్ డాన్‌బోస్కో స్వచ్ఛంద సంస్థలోని వీధి బాలలు, అనాథల మధ్య టీఎన్జీవోస్ ప్రతినిధులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, సహాధ్యక్షులు లావుడ్యా హేమానాయక్, గద్దల రాజు, దుర్గారావు, ఇంద్రసేనారెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

## పేరిణి నృత్య శిక్షణ శిబిరం ప్రారంభం

కాశీబుగ్గ, జూన్ 20: తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ, నటరాజ కళాకృష్ణ నృత్యజ్యోతి అకాడమీ సంయుక్తంగా నిర్వహిస్తున్న పేరిణి నృత్యం శిక్షణ శిబిరాన్ని 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమార్ గురువారం జ్యోతిప్రజ్వల చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో నాగార్జున హైస్కూల్ చైర్మన్ ఆడెపు వెంకటేశ్వర్లు, పిల్లలమర్రి శ్రీధర్, దేవసాని భిక్షపతి, గజ్జెల రంజిత్‌కుమార్, నవ్యజ, పల్నాటి శ్రీజ, బండారి వైష్ణవి, తేజస్విని, గురుదేవ్, సంతోష్, లోహిత్, కపిల్ పాల్గొన్నారు.

## ఘనంగా యోగా దినోత్సవం

వర్ధన్నపేట: యోగా చేయిస్తున్న శ్రీనివాస్

వర్ధన్నపేట/నర్సంపేటరూరల్, జూన్ 20: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జిల్లావ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. వర్ధన్నపేట పట్టణంలో యోగా గురువు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజలు ఆసనాలు వేశారు. నిత్యం యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని ఆయన తెలిపారు. దీర్ఘకాలిక రుగ్మతలు కూడా నయమవుతాయని వివరించారు. విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. నర్సంపేట మండలం లక్నేపల్లి బాలాజీ టెక్నో స్కూల్‌లో విద్యార్థులకు యోగాపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన పిల్లలకు శుక్రవారం బహుమతులు అందజేయనున్నట్లు ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్‌రెడ్డి తెలిపారు.

## వ్యాక్సినేషన్ అందుబాటులో ఉండాలి: డాక్టర్ వరుణ్‌గైకీ

ఖానాపురం, జూన్ 20: ప్రజలందరికీ వ్యాక్సినేషన్ అందుబాటులో ఉండాలని కేంద్ర వైద్య బృందం సభ్యుడు డాక్టర్ వరుణ్‌గైకీ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని పీహెచ్‌సీని కేంద్ర వైద్య బృందం తనిఖీ చేసింది. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో అమలవుతున్న ఇమ్యునైజేషన్, మాతాశిశు సంరక్షణ, నాన్ కమ్యూనల్ డిసీజెస్, టీబీ, లెప్రసి, కీటక జనిత వ్యాధులకు సంబంధించిన వివరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం డాక్టర్ వరుణ్‌గైకీ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ స్పెషలిస్ట్ తేజ్ కిరణ్‌రెడ్డి, ఎన్‌సీడీ డాక్టర్ గోపాల్‌రావు, డాక్టర్ జ్యోతి పాల్గొన్నారు.

నల్లాలను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో రాంరెడ్డి

## సర్వేను త్వరగా పూర్తి చేయాలి

చెన్నారావుపేట/వర్ధన్నపేట, జూన్ 20: మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ సర్వేను త్వరగా పూర్తి చేయాలని జడ్పీ సీఈవో రాంరెడ్డి ఆదేశించారు. గురువారం ఆయన మండలంలోని పాపయ్యపేట, లింగగిరిలో నల్లా కనెక్షన్లను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో గోవిందరాజు, ఎంపీవో శ్రీధర్‌రాజు, మిషన్ భగీరథ డీఈ మంగీలాల్, కార్యదర్శులు ఉన్నారు. అలాగే, వర్ధన్నపేట మండలంలో ఇంటింటి సర్వే ముమ్మరంగా కొనసాగుతున్నది. గ్రామాల వారీగా కార్యదర్శుల ఆధ్వర్యంలో సర్వే చేస్తున్నారు. ప్రతి ఇంటి వెళ్లి యజమాని ఆధార్ కార్డు, వివరాలను సేకరిస్తున్నారు.

## రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

గీసుగొండ, జూన్ 20: రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని శాయంపేట శివారులో రైల్వే ట్రాక్‌పై గురువారం జరిగింది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. ఎరుపు రంగు గుండ్రని ముఖం కలిగిన సుమారు 55 ఏళ్ల వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. తెల్లని వెంట్రుకలు, గడ్డంతో బ్లాక్ కలర్ పాయింట్, పసుపు రంగు టీషర్టు ధరించి ఉన్నట్లు తెలిపారు. మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీకు తరలించినట్లు రైల్వే పోలీసులు పేర్కొన్నారు.

## 50 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

చెన్నారావుపేట, జూన్ 20: ముగ్దుంపురంలో 50 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు గ్రామంలో సోదాలు నిర్వహించగా కొమ్ము శివ, చంద్రమౌళి ఇంట్లో రూ. 1.30 లక్షల విలువైన 50 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకొని వారిపై కేసు నమోదు చేసిట్లు చెప్పారు. సోదాల్లో సీఐ దయాకర్, ఎస్సై శరత్, ఏఎస్సై సత్తయ్య, కానిస్టేబుళ్లు దయాసాగర్, అబ్దుల్లా కిరణ్, శ్రీను పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న సబ్జెక్ట్‌కు దరఖాస్తుల స్వీకరణ

చెన్నారావుపేట, జూన్ 20: అమీనాబాద్ మోడల్ స్కూల్‌లో పీజీటీ మ్యాథ్స్ సబ్జెక్ట్‌లో బోధించే ఉపాధ్యాయుల కోసం ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నట్లు హెచ్ఎం ప్రసన్నలక్ష్మి తెలిపారు. ఎమ్మెస్సీ, బీఈడీ విద్యార్హత ఉండి ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 22లోగా పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని, 24న ఇంటర్వ్యూ, డెమో ఉంటుందని పేర్కొన్నారు. ఎంపికైన టీచర్లు 9, 10వ తరగతితోపాటు ఇంటర్ విద్యార్థులకు క్లాసులు చెప్పాల్సి ఉంటుందని తెలిపారు.

## 'విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి'

నర్సంపేటరూరల్, జూన్ 20: విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్ డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మాయమాటలు చెప్పి ఇప్పుడు విద్యార్థులను మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో విద్యా శాఖకు మంత్రి లేకపోవడం బాధాకరమన్నారు. విద్యార్థుల నుంచి అక్రమంగా లక్షలాది రూపాయల ఫీజు వసూలు చేస్తున్న ప్రైవేటు, కార్పొరేట్, ఇంటర్నేషనల్ పాఠశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొన్నాల శశికుమార్, ఆది, జశ్వంత్, కార్తీక్, విక్కీ, సిద్దూ ఉన్నారు.

## గుంతలో పడిన కోడె.. రక్షించిన సిబ్బంది

కోడెను బయటకు తీస్తున్న సిబ్బంది

నర్సంపేట, జూన్ 20: నర్సంపేటలోని గౌడ సంఘం కార్యాలయ సమీపంలో ఇండ్ల మధ్య ఉన్న ఓ గుంతలో ప్రమాదవశాత్తు గురువారం కోడె పడిపోయింది. దీంతో స్థానికులు మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీకిషన్‌కు సమాచారం అందించారు. చైర్‌పర్సన్ ఘటనా స్థలానికి చేరుకొని పోలీసులకు తెలియజేశారు. ఎక్స్‌కవేటర్ సహాయంతో గుంతను తవ్వించారు. అనంతరం కోడెను సురక్షితంగా బయటకు తీశారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ హరిశ్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి

## కొలువుదీరిన నెక్కొండ మార్కెట్ కమిటీ

నెక్కొండ, జూన్ 20: నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ గురువారం కొలువుదీరింది. ఈ సందర్భంగా చైర్మన్‌గా రావుల హరిశ్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా అడ్ల నరేశ్‌రెడ్డి, కమిటీ సభ్యులు బాధ్యతలు చేపట్టారు. జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రసాదరావు, కార్యదర్శి కృష్ణ మీనన్ చేతులమీదుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యుడు రంజిత్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి శివకుమార్‌తోపాటు సభ్యులను సన్మానించారు.

మాధవరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

## దొంతికి స్వాగతం పలికిన నాయకులు

చెన్నారావుపేట, జూన్ 20: అమెరికా నుంచి తిరిగి వచ్చిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి కాంగ్రెస్ నాయకులు బుధవారం రాత్రి హైదరాబాద్‌లో ఘన స్వాగతం పలికారు. అమెరికాలో జరిగిన ఆటా మహాసభలకు దొంతి తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. అలాగే, కెనడాలోని తెలంగాణ ప్రజలను కలిసి అక్కడి వ్యవసాయ పద్ధతులను తెలుసుకున్నారని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్‌నాయక్, వెంకట్‌రెడ్డి, సిద్దన రమేశ్, తప్పెట రమేశ్, మంద యాకయ్యగౌడ్, కేతిడి వీరారెడ్డి, బండి హరీశ్, సాదు మధుసూదన్‌రెడ్డి, సంపత్ రెడ్డి, కుమారస్వామి, తోట రాము పాల్గొన్నారు.

## చెరువును పరిశీలించిన ఐబీ అధికారులు

సంగెం, జూన్ 20: సంగెం చెరువు కట్ట, తూములను గురువారం ఐబీ అధికారులు పరిశీలించారు. గతంలో తూము లీకేజీలు ఉండడంతో నీరంతా వృథాగా పోయింది. దీంతో చివరి ఆయకట్టుకు సరిగ్గా నీరందలేదని పలు సందర్భాల్లో రైతులు అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఐబీ డీఈ గణేశ్, ఏఈలు హమీద్, సాయిరాం సందర్శించి తూములను పరిశీలించారు. మరమ్మతుల కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదిస్తామని వారు తెలిపారు.

## నూతన చట్టాలపై న్యాయవాదులకు అవగాహన

వరంగల్ లీగల్, జూన్ 20 : వచ్చే నెల నుంచి అమల్లోకి రానున్న నూతన చట్టాలపై న్యాయవాదులకు అవగాహన కల్పించడం అభినందనీయమని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీబీ నిర్మలా గీతాంబ అన్నారు. గురువారం వరంగల్ బార్ అసోసియేషన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం సీనియర్ న్యాయవాది గంటా విద్యాసాగర్‌రెడ్డి నూతన చట్టాలపై ప్రసంగించారు.

## వాగ్దేవిలో ప్రకృతి విపత్తులపై అవగాహన సదస్సు

ఖిలావరంగల్, జూన్ 20: బొల్లికుంటలోని వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం ప్రకృతి విపత్తులు, మానవ తప్పిదాల వల్ల విపత్తుల ఎదురైనప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. విజయవాడకు చెందిన ఎనీఆర్ఎఫ్ ఇన్‌స్ట్రెక్టర్ భూపేంద్ర కుమార్‌తోపాటు బృందం సభ్యులు వి